# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 10 సంచిక : 6 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 10 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME 10 ISSUE :6 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 10 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు

## చంద్రబాబు ట్వీట్

- మూడేళ్ల క్రితం తన అరెస్టును గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు
- ప్రజల మద్దతుతో 2024 ఎన్నికల్లో నిజం గెలిచిందన్న టీడీపీ అధినేత
- రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాల నిర్వహణ
- తెలుగు జాతిని నంబర్ 1 చేయడమే తన లక్ష్యమని పునరుద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:"ప్రజల కోసం నిలబడితే ప్రజలు మన వెంట నిలబడతారు, నిజం కోసం నిలబడితే నిజమే మనల్ని నిలబెడుతుంది. ఇదే నా నమ్మకం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు అన్నారు.

- మిగతా 2లో

# ప్రతి వారం ప్రజల మధ్యనే ఉంటా

- కోనసీమ జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభ
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించినట్టు వెల్లడి
- భూమికి పూర్తి భద్రత కల్పించేలా రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు
- రూ.240 కోట్లతో ఈపీడీసీఎల్ గ్రిడ్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన



పెన్ పవర్ డెస్క్:సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు మూల మంత్రాలతోనే కూటమి ప్రభుత్వం ముం దుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సచివాలయానికి పరిమితమై పనిచేయడం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే అసలైన సుపరిపాలన అని, దానికోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఉద్ఘాటిం చారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని మాచడవ పండువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి వారం ప్రజల వద్దకే వస్తున్నానని, వారి బాగోగులు తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నానని తెలిపారు.

ప్రతినెలా ఒకటో తేదీన పేదల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నానని సీఎం గుర్తుచేశారు. అలాగే, ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

- మిగతా 2లో



## 53 రోజులు జైల్లో చంద్రబాబు.. 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్

- చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి మూడేళ్లు పూర్తి
- 'నిజం గెలిచింది' నినాదంతో నిరసన తెలిపిన నారా లోకేశ్
- 53 రోజుల నిర్బంధానికి గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగింపు
- జగన్ కుట్రపూరితంగా తప్పుడు కేసు పెట్టారని లోకేశ్ ఆరోపణ
- ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నిరసన తెలిపారు. 'నిజం గెలిచింది' అనే నినాదంతో ఉండవల్లిలోని తన నివాసంలో 53 కొవ్వొత్తులు వెలిగించి, నాటి ఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ స్పందిస్తూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున నాటి ముఖ్యమంత్రి జగన్ రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా తప్పుడు కేసు బనాయించి చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేయించారని

- మిగతా 2లో

## ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల



- సెప్టెంబర్ 11న ఫొటో సహిత ఓటర్ల జాబితా ప్రదర్శన
- 15వ తేదీన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా రూపకల్పన
- 19న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా రూపకల్పన

- మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి

- అధికార దుర్వినియోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ శ్రేణులు నిలబడాలని పిలుపు
- సర్ ప్రక్రియలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వెల్లడి
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా



పెన్ పవర్ డెస్క్:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల

- మిగతా 2లో



## తిరుమల భక్తులకు ఇకపై రూ.10 లక్షల బీమా

- భక్తుల ప్రమాద బీమా రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు
- సహజ మరణానికి రూ.2 లక్షల బీమా
- బీమా పథకానికి ఎల్ఐసీకి రూ.2.12 కోట్ల ప్రీమియం చెల్లింపు
- లడ్డూ తయారీకి 400 అదనపు పోస్టులకు ప్రతిపాదనలు
- ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్ తయారీకి ప్లాంట్

- మిగతా 2లో



తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త..

## కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం

- దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్‌కు గ్రీన్ సిగ్నల్
- అరక్కోణం-రేణిగుంట మధ్య 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం
- మూడు ప్రాజెక్టుల కోసం రూ. 10,021 కోట్లు కేటాయింపు
- ఏపీ, తెలంగాణలో రైల్వే సామర్థ్యం పెంచడమే లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం

- మిగతా 2లో

## మళ్లీ అదే సెంటిమెంట్‌తో... జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు



- మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్
- 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర ప్రారంభం
- బాపట్ల జిల్లా పర్చూరు కార్యకర్తల సమావేశంలో ప్రకటన
- 2029 ఎన్నికలే లక్ష్యంగా రెండో విడత యాత్రకు వ్యూహరచన
- 'ప్రజా సంకల్ప యాత్ర' సెంటిమెంట్‌నే మళ్లీ ఫాలో అవుతున్న జగన్

- మిగతా 2లో

## "బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?".. మీడియాపై పినరయి విజయన్ ఫైర్

- ఈడీ కేసుపై మీడియా ప్రశ్నలకు తీవ్రంగా స్పందించిన పినరయి విజయన్
- "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అంటూ విలేకరులపై ఆగ్రహం
- విజయన్, ఆయన కుమార్తె, అల్లుడిపై కేసు నమోదు చేయాలని ఈడీ సిఫార్సు
- విలేకరులతో మాట్లాడటానికి విజయన్ నిరాకరించడం కొత్తేమీ కాదని విశ్లేషణలు
- గతంలోనూ మీడియా ప్రతినిధులపై ఆయన ఇలాగే ప్రవర్తించారు



పెన్ పవర్ డెస్క్:కేరళ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మరోసారి మీడియా ప్రతినిధులపై తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు గురించి మీడియా వెంటపడడంతో సహనం కోల్పోయారు. "నాతో పాటు బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?" అని

- మిగతా 2లో



## 'ఎంత ధైర్యం?'..

### విద్యార్థికి నోటీసులపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- న్యాయ విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు
- నోటీసులు ఉపసంహరించినా తీవ్రంగా స్పందించిన కోర్టు
- విద్యార్థులపై చర్యలు వద్దని గతంలోనే ఆదేశాలిచ్చామని గుర్తుచేసిన కోర్టు
- యూపీ అధికారులపై అలహాబాద్ హైకోర్టు మండిపాటు
- ఆకృతి చౌధరి ఎన్ఎస్ఏ నిర్బంధం రద్దు

- మిగతా 2లో

## ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదు

- ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన.. కేంద్రానికి మద్దతు
- తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అసెంబ్లీలో వెల్లడి
- ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వాదనకు తెలంగాణ మద్దతు



పెన్ పవర్ డెస్క్:ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు.ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజమానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిపుణుల

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# "సేన" వాటా ఇదే

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన డిమాండ్లు భారీగానే ఉండనున్నాయి. ఒకరకంగా టీడీపీని కొంత ఇబ్బందికరమైన పరిణామమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సిద్ధమవుతుంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించి అధికార కూటమిలో సీట్ల సర్దుబాటు, డిమాండ్ల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం కోసం సీట్ల విషయంలో రాజీ పడిన జనసేన పార్టీ, ఈసారి క్షేత్రస్థాయిలో పార్టీ బలం, కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని గట్టి డిమాండ్లనే ముందుంచుతోంది. తమ పార్టీ కార్యకర్తలలో జోష్ నింపాలంటే ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేయాలని జనసేన భావిస్తుంది. ఇప్పటికే జనసేన నుంచి నివేదిక సిద్ధమయినట్లు సమాచారం. చంద్రబాబు వద్ద చర్చల్లో ఈ నివేదిక మేరకు పెట్టే అవకాశముందని తెలిసింది.

**జనసేన ప్రధాన డిమాండ్లుఇవేనట...**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 30 శాతం సీట్ల వాటాను జనసేన కోరుకుంటుంది. 2024 సార్వత్రిక ఎన్నికల నాటి తక్కువ సీట్ల ఫార్ములా స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించదని జనసేన స్పష్టం చేసింది. తెలుగుదేశం పార్టీ ప్రాథమికంగా 15% సీట్లు ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా, జనసేన మాత్రం కనీసం 25 నుండి 30 శాతం సీట్లను కేటాయించాలని గట్టిగా డిమాండ్ చేస్తోంది. నామినేషన్లకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చే వలస నాయకులకు జనసేన కోటాలో సీట్లు ఇవ్వకూడదని, క్షేత్రస్థాయిలో కష్టపడిన అసలైన జనసైనికులకే టికెట్లు కేటాయించాలని పార్టీ శ్రేణులు అధిష్ఠానాన్ని కోరుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఫార్ములా కాకుండా, ఆయా జిల్లాల్లో జనసేనకు ఉన్న క్షేత్రస్థాయి బలం, సామాజిక సమీకరణల ఆధారంగా సీట్ల పంపిణీ జరగాలని కోరుతోంది. ఈ మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. చంద్రబాబును ఒప్పించేందుకు కూడా పవన్ సిద్ధమయినట్లు సమాచారం.

**జనసేన ఆశిస్తున్న కార్పొరేషన్లు ఇవే...**

ముఖ్యంగా జనసేన బలంగా ఉన్న ఉమ్మడి గోదావరి, కృష్ణా, విశాఖపట్నం మరియు గుంటూరు జిల్లాల్లోని కార్పొరేషన్లపై పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు విశాఖపట్నం మేయర్ అభ్యర్థిని తమకే కేటాయించాలని అడిగే అవకాశముంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ నగర పరిధిలో జనసేన ఒక్క సీటులో కూడా పోటీ చేయలేదు. కాబట్టి, ఈసారి విజయవాడ మేయర్ పీఠాన్ని లేదా మెజారిటీ డివిజన్లను తమకే కేటాయించాలని జనసేన నేతలు బలంగా డిమాండ్ చేస్తున్నారు.

**రాజమహేంద్రవరం కార్పొరేషన్ :**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేనకు బలమైన కోట కావడంతో, ఈ కార్పొరేషన్ మేయర్ స్థానం లేదా అత్యధిక వార్డులు తమకే దక్కాలని పట్టుబడుతోంది.

**కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్:**

కాకినాడ నగర మరియు గ్రామీణ పరిధిలో పార్టీకి ఉన్న బలమైన క్యాడర్ రీత్యా ఇక్కడ మేయర్ అభ్యర్థిత్వంపై జనసేన కన్నేసింది. విశాఖపట్నం : ఉత్తరాంధ్రలో పార్టీ ఉనికిని మరింత చాటుకునేందుకు వీలుగా విశాఖ పట్నంలోని కీలక డివిజన్లతో పాటు డిప్యూటీ మేయర్ లేదా మేయర్ రేసులో భాగస్వామ్యం కోరుతోంది. రాజధాని ప్రాంత పరిధిలోని స్థానాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది తిరుపతి : తిరుపతిలోనూ జనసేన పాగా వేయాలని చూస్తుంది. తిరుపతి కార్పొరేషన్ సీటును జనసేనకు ఇవ్వాలని కోరనుంది. జనసేన తిరుపతి నియోజకవర్గం పరిధిలో బలంగా ఉండటంతో ఇక్కడ కూడా తాము పోటీ చేస్తామన్న ప్రతిపాదనతో చర్చలకు సిద్ధమవుతుంది. ఈ ప్రతిపాదనలతో టీడీపీకి కొంత ఇబ్బందికరంగా మారే అవకాశముంది. ఉత్తరాంధ్రలో, రాయలసీమలో అత్యధికంగా ఉన్న తమ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఒకవైపు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఏం జరుగుతుందన్నది ఉత్కంఠగా మారింది.

# ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదు

- మొదటి పేజి తరువాయి

నుంచి గానీ రవాణా శాఖ దృష్టికి ఎటువంటి సమాచారం రాలేదని మంత్రి తెలిపారు. "ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించి మా వద్ద ఎటువంటి ప్రతికూల నివేదికలు లేవు. అందువల్ల, దీనిపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసే లేదా నియంత్రణ చర్యలు చేపట్టే ఆస్కారం లేదు" అని ఆయన వివరించారు.ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే ఏకీభవించారు. గత జూలైలో కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి సైతం లోక్‌సభలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఇథనాల్ కలిపిన ఇంధనంతోనే నడుస్తున్నాయని, ఇంజన్ వైఫల్యాలపై ఎటువంటి నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదని ఆయన వెల్లడించారు.గతంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్), ఈ20 ఇంధనంలోని అధిక తేమ, క్లోరైడ్ స్థాయిల వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. అయితే, ఈ అంశంపై మరింత ధ్రువీకరణ అవసరమని పేర్కొంటూ తదనంతరం ఆ లేఖను ఉపసంహరించుకుంది. ప్రస్తుతం అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఈ20 ఇంధనం వల్ల వాహనాలకు ఎలాంటి ముప్పు లేదనే అభిప్రాయంతో ఉన్నాయి.

# "బాత్రూమ్‌లోకి కూడా వస్తారా?".. మీడియాపై పినరయి విజయన్ ఫైర్

- మొదటి పేజి తరువాయి

వారిపై విరుచుకుపడ్డారు.

వివరాల్లోకి వెళితే... బుధవారం చంగనచేరికి వెళుతుండగా మార్గమధ్యంలో విజయన్ మధ్యాహ్నం కల్లిస్సేరిలోని పీడబ్ల్యూడీ రెస్ట్ హౌస్‌లో ఆగారు. అప్పటికే అక్కడ వేచి ఉన్న మీడియా ప్రతినిధులు, ఆయన కారు దిగగానే చుట్టుముట్టి ఈడీ కేసు గురించి ప్రశ్నలు సంధించారు. అయితే విజయన్ మౌనంగా రెస్ట్ హౌస్‌లోకి నడిచారు. విలేకరులు ఆయన్ను అనుసరిస్తూ లోపలికి వెళ్లి మళ్లీ అవే ప్రశ్నలు అడిగారు.ఒక గదిలోకి వెళ్లే ముందు, వెనక్కి తిరిగిన విజయన్ తీవ్ర అసహనంతో.. "నేను ఇక్కడికి వచ్చింది మిమ్మల్ని కలవడానికి కాదు" అని చెబుతూ, "నేను ఎక్కడికి వెళితే అక్కడికి వస్తారా... బాత్రూంలోకి వెళ్లినా వదలరా?" వ్యాఖ్యానించారు. అనంతరం గదిలోకి వెళ్లిపోయారు. కాసేపటి తర్వాత బయటకు వచ్చి మౌనంగానే తన వాహనంలో చంగనచేరికి వెళ్లిపోయారు.

పినరయి విజయన్, ఆయన కుమార్తె టి. వీణ, అల్లుడు, ఎమ్మెల్యే పి.ఎ. మహమ్మద్ రియాస్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ ఈడీ ఇటీవల రాష్ట్ర పోలీస్ చీఫ్‌కు సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 66(2) ప్రకారం ఈడీ తన దర్యాప్తు వివరాలను, ఆధారాలను పోలీసులకు పంపింది. ఈ నేపథ్యంలో మీడియా ఆయన్ను వివరణ కోరే ప్రయత్నం చేయగా ఈ ఘటన చోటుచేసుకుంది.విజయన్ మీడియా పట్ల ఇలా కఠినంగా వ్యవహరించడం ఇది మొదటిసారి కాదు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దశాబ్దాలుగా కొనసాగుతున్న వారపు కేబినెట్ అనంతర మీడియా సమావేశాన్ని రద్దు చేశారు. 2017లో తిరువనంతపురంలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలతో సమావేశానికి వెళ్లినప్పుడు మీడియా ప్రతినిధులను 'బయటకు వెళ్లండి' అంటూ గట్టిగా మందలించిన ఘటన అప్పట్లో వైరల్ అయింది. ఇప్పుడు మరోసారి ఆయన తన పాత పంథానే కొనసాగించారు.

# ప్రతి వారం ప్రజల మధ్యనే ఉంటా

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమంలో, నాలుగో శనివారం పీ4 (ప్రజలు, ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యం) కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితేనే సంపద సృష్టి జరుగుతుందని, తద్వారా ప్రజలంతా గౌరవంగా జీవించేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ం

**భూమికి భద్రత.. గత ప్రభుత్వ పాపాల ప్రక్షాళన**

ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతులకు, యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని సీఎం తెలిపారు. భూమిపై యజమానులకు తిరుగులేని హక్కులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు తమ ఐదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, రికార్డులను తారుమారు చేసి ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రమాదకర చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు."రీసర్వే పేరుతో గత ప్రభుత్వం చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములపై కూడా తమ ఫొటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. తమకు ఇష్టం లేని వ్యక్తుల భూములను, ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అందుకే ఇప్పుడు పటిష్ఠమైన రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ఎక్కడా అవకతవకలకు తావులేకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నాం"అని చంద్రబాబు వివరించారు.

**రికార్డు స్థాయిలో రెవెన్యూ సంస్కరణలు**

భూమికి సంపూర్ణ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, 36 లక్షల మందికి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 8,582 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి మొత్తం 56 లక్షల పాస్ పుస్తకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవలు అందుబాటులోకి తెచ్చామని, వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని కేవలం రూ.1000కి పరిమితం చేయడం ద్వారా 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చామని చెప్పారు.

గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి లక్షలాది మందికి ఊరట కల్పించామని అన్నారు. శెట్టిపల్లి కంగుంది, వట్టిచెరుకూరు, ముదినేపల్లి వంటి ప్రాంతాల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురంలో బ్రిటిష్ కాలం నాటి (1908) 22ఏ(1) నిషేధిత భూముల సమస్యను కూడా పరిష్కరిస్తున్నామని, దీని ద్వారా 1410 మందికి చెందిన 56.37 ఎకరాల భూమికి విముక్తి కల్పిస్తున్నామని ప్రకటించారు. "గొడ్డలి పార్టీ తారుమారు చేసిన రికార్డులను ప్రక్షాళన చేసి భూ సమస్యలను కొలిక్కి తెస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.

**ప్రజల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం**

భూమి భద్రతతో పాటు నీటి భద్రతకు కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం అన్నారు. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ, గోదావరి నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో వృథాగా కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ కక్షతో కాంట్రాక్టర్‌ను మార్చడం వల్లే పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు ఆలస్యమైందని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఢిల్లీలో సంజీవనిలా పనిచేసిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన గ్రిడ్ ఆధునీకరణ, 3-ఫేజ్ విద్యుత్ సరఫరా పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీశ్, స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు

- మొదటి పేజి తరువాయి

మూడేళ్ల క్రితం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనను అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆనాటి పరిణామం తనలో విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఏ తప్పు చేయని తనను కుట్రపూరితంగా అరెస్టు చేసి, 53 రోజుల పాటు జైల్లో నిర్బంధించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ, నా స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయారు. వారి రాక్షస చర్యకు నేను కుంగిపోలేదు, లొంగిపోలేదు. దీనికి కారణం నాకు లభించిన ప్రజా మద్దతు" అని ఆయన తెలిపారు. ఆ క్లిష్ట పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం కోసం నిలబడిన తెలుగు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు చూపిన సంఘీభావం తన జీవితంలో మరువలేనిదని అన్నారు. తనను నిర్బంధించినా, దేశ విదేశాల్లో తన కోసం ప్రజలు ఎత్తిన గొంతును నొక్కలేకపోయారని చంద్రబాబు పేర్కొన్నారు.

2024 ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తమ మద్దతును మరింత బలంగా చాటారని చంద్రబాబు అన్నారు. కక్షసాధింపు రాజకీయాలను ఓడించి,

నిజాన్ని గెలిపించి రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను తనకు అప్పగించారని తెలిపారు. ఆనాటి పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల కోసం మరింత కష్టపడాలనే సంకల్పాన్ని బలపరిచిందని వివరించారు.ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరి సహకారంతో తెలుగు జాతిని నంబర్ 1 చేయాలనే తన కలను నిజం చేసి తీరుతానని చంద్రబాబు మాట ఇచ్చారు.

# తిరుమల భక్తులకు ఇకపై రూ.10 లక్షల బీమా

శ్రీవారి దర్శనానికి వచ్చి ప్రమాదవశాత్తూ మరణించే భక్తుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని 'తిరుమల తిరుపతి దేవస్థానం' (టీటీడీ) బోర్డు నిర్ణయించింది. సహజ మరణం సంభవించినా రూ.2 లక్షలు అందించేలా గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయనుంది. దేశంలోనే తొలిసారిగా ఎల్ఐసీ ద్వారా ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది.

తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరాలను వెల్లడించారు. భక్తులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. బీమా పథకం అమలుకు టీటీడీ నిధుల నుంచి ఎల్ఐసీకి రూ.2.12 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు.సీపీఎస్, ఎన్‌పీఎస్ పెన్షనర్లు, వారి కుటుంబాలకు ఈహెచ్ఎఫ్ సౌకర్యం కల్పించేందుకు రూ.2 కోట్ల యాజమాన్య వాటాకు ఆమోదం తెలిపారు. టీటీడీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 48 మంది ఉద్యోగుల వేతనాలు పెంచాలని నిర్ణయించారు. శ్రీవారి పోటులో లడ్డూల తయారీ వేగం పెంచేందుకు 400 అదనపు అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరుతూ ప్రతిపాదనలు పంపనున్నారు.తిరుమలలోని అన్నప్రసాద కేంద్రం, క్యాంటీన్లు, హోటళ్ల నుంచి వచ్చే ఆహార వ్యర్థాలతో బయోగ్యాస్ తయారు చేయనున్నారు. ఇందుకోసం ప్లాంట్ నిర్వహణ బాధ్యతలను రూ.2.80 కోట్లతో జీపీఎస్ రెన్యువబుల్స్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బందికి రవాణా ఛార్జీల కోసం మూడేళ్లకు రూ.1.60 కోట్లు కేటాయించారు.నారాయణవనం

ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం చేయాలని నిర్ణయించారు. చెన్నైలోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభం, బలిపీఠానికి బంగారు తాపడం కోసం రూ.17.05 కోట్లకు ఆమోదం తెలిపారు. తిరుపతిలోని తెలుగు, సంస్కృత అకాడమీకి కేటాయించిన టీటీడీ భవనం లైసెన్స్ గడువును మరో మూడేళ్లు పొడిగించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆమోదించిన రూ.49 కోట్ల ఆర్థిక సహాయంలో రెండో విడతగా రూ.7.56 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించారు.

# మళ్లీ అదే సెంటిమెంట్‌తో... జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు.గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజుల పాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది.

ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి.మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.0'తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.

# 'ఎంత ధైర్యం?'.. విద్యార్థికి నోటీసులపై సుప్రీంకోర్టు ఆగ్రహం

నిరసనలో పాల్గొన్న ఓ న్యాయ విద్యార్థికి నోటీసులు జారీ చేయడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. విద్యార్థులపై చర్యలు తీసుకోవద్దని సెప్టెంబర్ 1న దేశవ్యాప్తంగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. న్యాయ విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు ఇవ్వడాన్ని తప్పుపట్టింది. ఆ నోటీసులను తర్వాత ఉపసంహరించుకున్నప్పటికీ.. ఈ వ్యవహారం చాలా తీవ్రమైనదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో పాల్గొన్నందుకు విద్యార్థికి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ విషయం బుధవారం సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం దృష్టికి వచ్చింది. "మేజిస్ట్రేట్ నోటీసులు ఇచ్చే ధైర్యం ఎలా చేశారు? ఏ విద్యార్థిపైనా బలవంతపు చర్యలు తీసుకోవద్దని మేం స్పష్టంగా చెప్పాం. ఆ ఆదేశాలను ఏ మేజిస్ట్రేట్ ఉల్లంఘించకూడదు" అని సీజేఐ వ్యాఖ్యానించారు.ఇదే సమయంలో విద్యార్థి కార్యకర్త ఆకృతి చౌధరిపై 'జాతీయ భద్రతా చట్టం' (ఎన్ఎస్ఏ) ప్రయోగించిన విషయంలో అలహాబాద్ హైకోర్టు కూడా యూపీ అధికారులను తీవ్రంగా మందలించింది. అధికారుల చర్యల వల్ల ఉత్తరప్రదేశ్ 'ఆర్వెలియన్ డిస్టోపియా'గా మారే పరిస్థితి వస్తుందని హెచ్చరించింది. అధికారులు తమ విధేయత రాజ్యాంగం పట్ల ఉండాలి తప్ప రాజకీయ నేతల పట్ల కాదని స్పష్టం చేసింది.

నోయిడా డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ మేధా రూపమ్ ఆమోదించిన ఆకృతి చౌధరి ఎన్ఎస్ఏ నిర్బంధాన్ని సెప్టెంబర్ 2న హైకోర్టు కొట్టివేసింది. ఆమెకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. నిరసనకు సంబంధించిన కేసుల్లో తగిన ఆధారాలు లేకుండానే కఠినమైన ఎన్ఎస్ఏను ప్రయోగించడంపై గౌతమ్ బుద్ధ నగర్ జిల్లా యంత్రాంగం, పోలీసులపై ధర్మాసనం మండిపడింది.

# ఏపీలో స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్ విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం వడివడిగా అడుగులు వేస్తోంది. రాబోయే ఎన్నికలకు సంబంధించి ఫొటోలతో కూడిన పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలను తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి లోపాలకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

**ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలు:**

సెప్టెంబర్ 11: ఫొటో సహిత ఓటర్ల జాబితాల ప్రదర్శన

సెప్టెంబర్ 14: పోలింగ్ కేంద్రాల ముసాయిదా (ఐత్తుఖ్) జాబితా రూపకల్పన

సెప్టెంబర్ 15: పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అధికారిక ప్రచురణ

సెప్టెంబర్ 15, 16: పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, మార్పులు-చేర్పుల వినతుల స్వీకరణ

సెప్టెంబర్ 16: రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ అధికారుల సమన్వయ సమావేశం

సెప్టెంబర్ 18: పోలింగ్ స్టేషన్ల జాబితాకు జిల్లా కలెక్టర్ల ఆమోదం

సెప్టెంబర్ 19: ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ.

# తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త.. కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం

- మొదటి పేజి తరువాయి

మీడియాకు వెల్లడించారు.కేబినెట్ నిర్ణయం ప్రకారం, తెలంగాణలోని ఘట్‌కేసర్-కాజీపేట సెక్షన్‌లో నాలుగో లైను నిర్మాణానికి ఆమోదం లభించింది. 110 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ. 2,419 కోట్లు అవుతుందని అంచనా ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగే అరక్కోణం-రేణిగుంట మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 10,021 కోట్లుగా కేంద్రం పేర్కొంది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి.కొత్త లైన్ల నిర్మాణం ద్వారా రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగడమే కాకుండా, సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల వేగం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని 2029-30 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది.

# స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి

- మొదటి పేజి తరువాయి

ప్రయోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ కార్యకర్తలు గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఈరోజు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరిట చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల వెనుక స్థానిక ఎన్నికలను తప్పించుకునే కుట్ర ఉందనే అనుమానాలు ఉన్నాయన్నారు.సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయంటే, ఎన్నికలు ఏ రీతిలో సజావుగా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం పారదర్శక ఎన్నికలు సాధ్యం కావని... నిత్యం ఏదో ఒక డ్రామా ఆడుతూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు.గతంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను తీసుకెళ్లిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు అదే 23 సీట్లకు పరిమితం చేసి గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. దౌర్జన్యాలు, అబద్ధాలు ఎల్లకాలం సాగవని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# 53 రోజులు జైల్లో చంద్రబాబు.. 53 కొవ్వొత్తులు వెలిగించిన నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

ఆరోపించారు. ఆ కేసులో చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారని ఆయన పేర్కొన్నారు. ఆ చీకటి రోజులకు గుర్తుగా, నాటి నిర్బంధాన్ని నిరసిస్తూ 53 కొవ్వొత్తులు వెలిగించినట్లు లోకేశ్ వివరించారు.నాటి సంఘటన ప్రజాస్వామ్యానికే చీకటి రోజు అని, అయితే చివరికి నిజమే గెలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రజల ఆశీర్వాదంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.






పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# భూమిపై హక్కు.. ప్రజల జీవితాల్లో వెలుగు





- కోనసీమలో 'మీ భూమి--మీ హక్కు' సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- 22ఏ జాబితా నుంచి 16 లక్షల ఎకరాల తొలగింపు
- 224 దీర్ఘకాలిక భూ సమస్యలకు పరిష్కారం
- మాచవరం భూ సమస్యకు తెర.. 56.37 ఎకరాలు.. 1,410 మందికి ప్రయోజనం
- విద్యుత్ గ్రిడ్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన

**అంబాజీపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 09 :**భూమిపై ప్రజలకు సంపూర్ణ హక్కులు కల్పించడంతో పాటు భూ రికార్డులను ఆధునీకరించి, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. "నీరు జీవం అయితే.. భూమి జీవితం. ప్రజలకు భూమిపై సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం, అంబాజీపేట మండలం మాచవరం (పండువారిపేట)లో బుధవారం నిర్వహించిన 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో ప్రసంగించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, ఐఏఎస్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టారు.

**22ఏ జాబితా నుంచి 16 లక్షల ఎకరాల తొలగింపు.**

భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ఇప్పటివరకు 16 లక్షల ఎకరాల భూమిని 22ఏ జాబితా నుంచి తొలగించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని 224 దీర్ఘకాలిక భూ సమస్యలకు పరిష్కారం చూపినట్లు చెప్పారు. కొన్ని భూ సమస్యలు 120 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు వివరించారు. శెట్టిపల్లి, వట్టి చెరుకూరు, కలిదిండి, కంగుంది, ముదినేపల్లి తదితర ప్రాంతాల్లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న భూ సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. మాచవరం భూ సమస్యకు పరిష్కారం కోనసీమ ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మాచవరం భూ సమస్యకు పరిష్కారం చూపినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మాచవరం, ముమ్మిడివరం, రామచంద్రాపురం ప్రాంతాల్లో 1908 నుంచి 22ఏ1 కింద భూములు నిషేధంలో ఉన్నాయని తెలిపారు.

ఈ సమస్య పరిష్కారంలో భాగంగా 56.37 ఎకరాల భూమికి సంబంధించి 1,410 మందికి ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భూ రికార్డుల పరిశీలన, ప్రక్షాళన, రీసర్వే వంటి ప్రక్రియల ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆధునిక సాంకేతికతతో భూ రికార్డులు భూ రికార్డుల్లో పారదర్శకత, భద్రత కోసం ఆధునిక సాంకేతికతను వినియోగి స్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాల్లో ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్, బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతిక విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. అలాగే ఆటో మ్యూటేషన్ విధానం ద్వారా ఇప్పటివరకు 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగినట్లు వెల్లడించారు. పటిష్టమైన రీసర్వే చేపట్టి, భూ రికార్డులను ఆధునీకరించి, రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి నెలా ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను తెలుసుకునే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెల మొదటి తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం ద్వారా పెన్షన్ల పంపిణీ చేపడుతూ ప్రజలను కలుస్తున్నామని తెలిపారు. పీ4 కార్యక్రమం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. చెత్త నుంచి సంపద సృష్టి చెత్తను సంపదగా మార్చడంతో పాటు సర్క్యులర్ ఎకానమీ దిశగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి నాలుగో శనివారం 'సంజీవని' కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు డిజిటల్ హెల్త్ రికార్డుల రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలో నీటి వనరుల సమర్థ వినియోగంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించారు. గోదావరి నుంచి భారీగా నీరు సముద్రంలోకి వెళ్తున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీరు, భూమి వనరులను సముచితంగా వినియోగించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యుత్ గ్రిడ్ ఆధునీకరణకు శంకుస్థాపన కోనసీమ ప్రాంతంలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న విద్యుత్ గ్రిడ్ ఆధునీకరణ పనులకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ పనులతో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత ఆధునీకరించడం, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు ప్రాధాన్యం ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించేలా అవకాశాలను కల్పించడం, అభివృద్ధితో పాటు సంపద సృష్టికి ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజారోగ్యం, పారిశుధ్యం, నీటి వనరుల వినియోగం, భూ హక్కుల పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, ఐఏఎస్, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నవరం కొండపై అధిక ధర వసూలు..

# రూ.7 లక్షల జరిమానా!

- వాటర్ బాటిల్‌పై ఎంఆర్‌పీ కంటే రూ.7 అదనంగా వసూలు
- వినియోగదారుల కోర్టు సంచలన తీర్పు.. బాధితుడికి రూ.7 తిరిగి చెల్లింపుతో పాటు రూ.10 వేల లిటిగేషన్ ఖర్చులు
- దేవస్థానం పరిధిలో ఎంఆర్‌పీ ధరల ప్రదర్శన, భక్తులకు నిరంతర అవగాహన కల్పించాలని ఆదేశం



**పిఠాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 9:**భక్తుల నుంచి ఎంఆర్‌పీ కంటే అధిక ధరలు వసూలు చేసే వ్యాపారులకు గట్టి హెచ్చరికగా అన్నవరం దేవస్థానం పరిధిలో చోటుచేసుకున్న ఓ ఘటనపై వినియోగదారుల న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. వాటర్ బాటిల్‌పై ముద్రించిన గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పీ) కంటే అదనంగా రూ.7 వసూలు చేసిన వ్యవహారంలో దుకాణదారునికి రూ.7 లక్షల భారీ జరిమానా విధిస్తూ ఈస్ట్ గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో పట్టువదలకుండా న్యాయపోరాటం చేసిన దువ్వ వెంకటేశ్వరరావు పిఠాపురం రాజరాజేశ్వరి భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో తీర్పు వివరాలను వెల్లడించారు.

**రూ.7 కోసం మొదలైన పోరాటం.. రూ.7 లక్షల జరిమానాకు దారి**

అన్నవరం దేవస్థానం పరిధిలోని ఓ దుకాణంలో వాటర్ బాటిల్‌ను ముద్రించిన ఎంఆర్‌పీ కంటే రూ.7 అధికంగా విక్రయించడాన్ని దువ్వ వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. దీనిపై సంబంధిత దుకాణదారునిపై వినియోగదారుల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీర్ఘకాలంగా కొనసాగిన ఈ కేసుపై విచారణ జరిపిన ఈస్ట్ గోదావరి జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తుది తీర్పును వెలువరించింది. తీర్పు ప్రకారం అధికంగా వసూలు చేసిన రూ.7ను బాధితుడికి తిరిగి చెల్లించడంతో పాటు, కేసు వ్యయాల నిమిత్తం రూ.10,000 చెల్లించాలని ఆదేశించింది. అంతేకాకుండా వినియోగదారుల సంక్షేమ నిధికి రూ.7,00,000 జరిమానా చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

**అన్ని దుకాణాల్లో ఎంఆర్‌పీ స్పష్టంగా కనిపించాలి**

ఇదే సమయంలో దేవస్థానం పరిధిలోని అన్ని లైసెన్స్‌డ్ దుకాణాల్లో వస్తువుల ఎంఆర్‌పీ ధరలను స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ ఆదేశించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. అంతేకాకుండా భక్తులకు ఎంఆర్‌పీ ధరలపై అవగాహన కల్పించేలా ఆలయ ప్రాంగణంలో నిరంతరం ప్రకటనలు చేయాలని కూడా స్పష్టం చేసినట్లు వెల్లడించారు.

**భక్తుల హక్కులకు కీలక తీర్పు**

కేవలం రూ.7 అధికంగా వసూలు చేసిన అంశంపై ప్రారంభమైన న్యాయపోరాటం.. చివరకు రూ.7 లక్షల భారీ జరిమానా విధించే స్థాయికి చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ తీర్పు ఆలయాలకు వచ్చే భక్తుల్లో వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచడమే కాకుండా, ఎంఆర్‌పీ కంటే అధిక ధరలు వసూలు చేసే వ్యాపారులకు గట్టి హెచ్చరికగా నిలుస్తుందని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. భక్తుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తే ప్రశ్నించాలని, తమ హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు న్యాయపోరాటం చేస్తే న్యాయం తప్పకుండా గెలుస్తుందని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో పట్టణ నాయకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## 53 కొవ్వొత్తులు వెలిగించి టీడీపీ నాయకుల నిరసన

**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 09** టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని 53 రోజులు అక్రమంగా జైలులో ఉంచి బుధవారానికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా గండేపల్లి మండలం ఎన్‌టీ రాజాపురంలో టీడీపీ నాయకులు 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు కంటిపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. చిత్రంలో 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు.

# కౌలు రైతులకు భరోసా.. సీసీఆర్‌సీ కార్డులపై అవగాహన

**రుణాలు, ప్రభుత్వ ప్రయోజనాలపై ప్రత్యేక సదస్సులు**

**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 09** కౌలు రైతులకు హక్కుదారు కార్డుల (సి సి ఆర్ సి ) ప్రాధాన్యత, ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నాయి. గండేపల్లి మండలంలోని మురారి గ్రామంలో బుధవారం నుంచి ఈ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు అధికారులు తెలిపారు. దసెప్టెంబర్ 9 నుంచి 16వ తేదీ వరకు పనిదినాల్లో మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలు (ఆర్ ఎస్ కె ), గ్రామ సచివాలయాల వద్ద సదస్సులు నిర్వహించనున్నారు. కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డుల ద్వారా కలిగే ప్రయోజనాలు, కార్డు పొందేందుకు అవసరమైన అర్హతలు, దరఖాస్తు విధానం, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించనున్నారు.

ఈ కార్యక్రమాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు పాల్గొని కౌలు రైతుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. సీసీఆర్‌సీ కార్డుల ప్రాధాన్యతను కౌలు రైతులకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించనున్నారు.

కౌలు రైతులు తప్పనిసరిగా సదస్సులకు హాజరై సీసీఆర్‌సీ కార్డులపై పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జె, లక్ష్మీ, వీఆర్వో సుబ్బారావు, తదితర అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.



# రేపటి నుంచి 'ఆదిత్య వేద-2కె26' జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్

- సెప్టెంబర్ 11, 12 తేదీల్లో ఆదిత్య యూనివర్సిటీలో నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం -- ప్రో. ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి




**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 08 :** గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్ 'ఆదిత్య వేద-2కె26- కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఇంజనీర్స్ డే సందర్భంగా గత 17 సంవత్సరాలుగా 'ఆదిత్య వేద' పేరుతో జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ టెక్‌ఫెస్ట్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. కళాశాలల ద్వారా నేరుగా, అలాగే ఆన్‌లైన్‌లోనూ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించేందుకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్ట్, పోస్టర్, పేపర్ ప్రజెంటేషన్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతోపాటు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి వచ్చే విద్యార్థులకు అవసరమైన వసతి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలను పరస్పరం పంచుకుని నూతన జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు 'ఆదిత్య వేద-2కె26' చక్కటి వేదికగా నిలుస్తుందని డా. సతీష్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి. శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, ప్రో వైస్ ఛాన్సలర్లు డా. ఆదిరెడ్డి రమేష్, డా. ఎస్. రమాశ్రీ, డా. తంగజం, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

- రెమిడియల్ టీచింగ్ తప్పనిసరిగా నిర్వహించాలి
- గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ పిల్లి రమేష్





**(గొల్లప్రోలు పెన్ పవర్ సెప్టెంబరు 9: )**విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ సూచించారు. గొల్లప్రోలు బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పదో తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో అన్ని సబ్జెక్టుల్లో చదివించడం, రాయించడం ద్వారా వారి ప్రగతిని స్వయంగా పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా రెమిడియల్ టీచింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

**విద్యార్థులకు మోటివేషన్ క్లాస్**

అనంతరం పదో తరగతి విద్యార్థులందరితో ప్రత్యేకంగా మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. విద్యార్థి దశలోనే కష్టపడి, ఏకాగ్రతతో, ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని డీఈఓ తెలిపారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా రాణిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.

**భాషపై పట్టు అవసరం**

అనంతరం ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ నిర్వహించి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. భాషా ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా చదవడం, రాయడం నేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భాషపై పట్టు సాధిస్తే సోషల్ సైన్స్ వంటి సబ్జెక్టుల్లోనూ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరుస్తారని పేర్కొన్నారు.

**ఆరవ తరగతి నుంచే గణితంపై పట్టు**

గణిత ఉపాధ్యాయులు ఆరవ తరగతి నుంచే విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలపై పటిష్టమైన శిక్షణ అందించాలని డీఈఓ ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలోనే గణితంపై పట్టు సాధించేలా బోధించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెన్నా శ్రీనివాస వెంకట శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆశాభి, సీఆర్ఎంపీలు రామకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ మాసోత్సవాలకు శ్రీకారం



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9:**మన అంగన్వాడి--మన బాధ్యత" నినాదంతో ఐసిడిఎస్ కొత్తపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ మాసం--2026 కార్యక్రమాలకు బుధవారం ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో వెబ్‌కాస్ట్ ద్వారా శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల ద్వారా తల్లులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించనున్నారు. ఆరోగ్యకరమైన బిడ్డలు--అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్--బలమైన సమాజం" లక్ష్యంగా వివిధ అంశాలపై ఐదు వారాలపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆహార వైవిధ్యం, పోషకాహార వనరుల వినియోగం, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలు, సమాజ భాగస్వామ్యం, తల్లీబిడ్డల ఆరోగ్యం, శిశువుల మానసిక--శారీరక వికాసం, తొలి 1,000 రోజుల ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అలాగే ప్రధానమంత్రి మాతృ వందన యోజన తదితర సంక్షేమ పథకాలపై అర్హులైన వారికి అవగాహన కల్పించి, శతశాతం నమోదు జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, ఎంపీడీఓ, ఎంఈఓ, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ×జణా సూపరిండెంట్ లు కె. పద్మావతి అరుంధతిఆధ్వర్యంలో నిర్వహించారు.



# విద్యుత్ వాహనాలతోనే పర్యావరణ పరిరక్షణ

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డే వేడుకలు

**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 09:**గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, ఎలక్యూషన్స్, ఎలక్ట్రిక్ క్విజ్, పవర్ పజిల్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.


ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఎనర్జీ వినియోగం ఎంతో కీలకమని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సాంకేతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమానికి అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మేనేజ్‌మెంట్ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరెక్టర్-అకడమిక్స్ డా. కె. సత్యనారాయణ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే కిచెన్ గార్డెన్ల లక్ష్యం



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలిలోని ప్రధాన ఫౌండేషన్ పాఠశాలను సమగ్ర శిక్ష ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ అధికారి డి. రమేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఒకటి, రెండు తరగతులు చదువుతున్న విద్యార్థులు స్వయంగా పెంచుతున్న కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. ఇందులో భాగంగా వరి పంటను పరిశీలించి, కిచెన్ గార్డెన్ నిర్వహణలో ఆసక్తి చూపుతున్న చిన్నారులను, ఉపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్‌ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు డి. రమేష్ బాబు తెలిపారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, పోషకాహారం పట్ల అవగాహన పెంపొందించేందుకు కిచెన్ గార్డెన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్‌ను అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు.

# చేబ్రోలులో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన




**(గొల్లప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9: )** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ పంచాయతీలో కొత్త పెన్షన్ల దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల నమోదు, వారికి అందుతున్న మంచినీటి సదుపాయం, ఇతర మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి కె. శైలజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. సెలట్ రాజు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# వాడపల్లి వెంకన్న సన్నిధిలో భక్తుల సందడి

## స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం అందించిన భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 9:** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. బుధవారం స్వామివారి సన్నిధిలో నిర్వహించిన అష్టోత్రం పూజలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు అందజేశారు. నిడమర్రుకు చెందిన చేకూరి కృష్ణంరాజు, కుటుంబ సభ్యులు రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు. వాడపల్లి ఆలయంలో భక్తుల కోసం నిత్య అన్నదాన సేవలు కొనసాగుతున్నాయి.

# జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవేదన



**పిఠాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 09** కొత్తపల్లి మండలం మూలపేట గ్రామం మూలపేట శ్రీరాయవరపు అచ్యుతమ్మ జగన్నాధ రావు జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాయవరపు అచ్యుతమ్మ జగన్నాధ రావు జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు గతంలో తొండంగి మండలంలో పనిచేసిన సమయంలో లైంగిక వేధింపులు పాల్పడినట్లు నిర్ధారణ అయిందని కానీ కొంతమంది కావాలని మూలపేట స్కూల్లో జరిగినట్టు దీన్ని చిత్రీకరిస్తున్నారని, ఈ సంఘటన ముందు ఆయన పని చేసిన స్కూల్లో జరిగిందని మూలపేట స్కూల్లో ఎటువంటి సంఘటనలు జరగలేదని ఈ స్కూలుకి మంచి రిప్యుటేషన్ ఉందని, నో అడ్మిషన్ బోర్డు పెట్టిన ప్రభుత్వ ప్లస్ టు పాఠశాలలో మాది మొదటిదని పిఠాపురం నియోజవర్గ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మమ్మల్ని మా స్కూల్ ని అభినందించడం జరిగిందని అటువంటి మంచి పేరు ఉన్న ఈ స్కూలుకి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురామని దయచేసి రూమర్స్ నమ్మద్దని ఆవేదన వ్యక్తం చేశారు.

# కోనసీమ జిల్లా అమలాపురంలో గ్రౌండ్‌రెంట్ భూములకు విముక్తి





– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 9:** మండలం మాచవరంలో గ్రౌండ్ రెంట్ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలను కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురం, మాచవరంలోని గ్రౌండ్ రెంట్ స్థలాలను 1908 సెక్షన్ 22ఏ1 జాబితా నుంచి విముక్తి కల్పిస్తూ సీఎం అన్నారు. గ్రౌండ్ రెంట్ సైట్స్ గా 22ఏ 1 నిషేధిత జాబితాలో ఉన్న ఈ భూములకు విముక్తి కల్పించి లబ్దిదారులకు అప్పగించారు. మాచవరంలోని జయంతి నగర్ లో లబ్దిదారుల నివాసాలకు వెళ్లి వారితో మాట్లాడిన ముఖ్యమంత్రి 120 ఏళ్లుగా నిషేధిత జాబితాలో ఉండిపోయిన ఈ భూములకు విముక్తి కల్పించి పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. గ్రౌండ్ రెంట్ స్థలాలను గ్రామ కంఠం భూములతో సమానంగా పరిగణించి 22ఏ1 నిషేధిత జాబితా నుంచి తొలగించినట్టు వివరించారు. ఈ ప్రక్రియతో అమలాపురం, మాచవరం, ముమ్మడివరం, రామచంద్రాపురంలో మొత్తం 1416 మంది నివాసితులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 1281 సర్వే నెంబర్లలోని 57.37 ఎకరాల భూమికి విముక్తి కల్పించామన్నారు.

# పి.గన్నవరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా మారుస్తాం



✸ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 9:**మాచవరం లో జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పి గన్నవరం నియోజకవర్గం లోనే నెంబర్ వన్ నియోజకవర్గం లో తీర్చేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి "మీ భూమి-మీ హక్కు" కింద పట్టాదార పాస్ పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో అద్వానంగా మారిన రోడ్లను బాగు చేయడంతో పాటు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం 33 వాటర్ ట్యాంకుల నిర్మాణం పూర్తి చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా, దశాబ్దాలుగా రవాణా సౌకర్యానికి నోచుకోని ఊరుమూడు లంక, పెదమూడు లంక, అడుగులవారు లంక, పూర్వలంక గ్రామాలకు రూ. 76 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి, ఇప్పటికే 80 శాతం పూర్తి చేశామని, రాబోయే మార్చి నాటికి దీన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. అంతే కాకుండా, అప్పనపల్లి కాజ్ వే నిర్మాణం, ఆదూరు-పాసలపూడి ఏటుగట్టు రూ. 8 కోట్లు, ఆదూరు అవుట్ ఫాల్ రూ. 8 కోట్లు పనులతో పాటు ఆదూరు బౌద్ధ స్థూప ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు గిడ్డి సత్యనారాయణ వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందించిన రాజకీయ అవకాశంతోనే తాను ఈ స్థాయికి రాగలిగానని కృతజ్ఞతలు తెలిపారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టిన సమయంలో పవన్ కళ్యాణ్ స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారని గుర్తుచేశారు. ఆ కష్టకాలం దాటి నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తోందని, ముఖ్యమంత్రి సహకారంతో పీ.గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దు తామని ఎమ్మెల్యే తెలిపారు.

# కౌలు రైతులంతా సీసీఆర్‌సీ కార్డులు తీసుకోవాలి.

-మండల వ్యవసాయ శాఖ అధికారిణి,జోకా అమృత.

**కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, సెప్టెంబర్, 09**:కౌలు రైతులు విధిగా కౌలు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత అన్నారు.

ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి,రాచపల్లి గ్రామాల్లో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ), పంట నమోదు అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డు పొందాలని,తాము సాగు చేస్తున్న పంట వివరాలను ఈ-క్రాప్‌లో కచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు.సీసీఆర్‌సీ కార్డు ద్వారా బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందడంతో పాటు ప్రభుత్వ పథకాలు,పంట బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మణి, కృష్ణ, గ్రామ పెద్దలు,రైతులు,కౌలు రైతులు పాల్గొన్నారు.

# కౌలు రైతులంతా సీసీఆర్‌సీ కార్డులు తీసుకోవాలి.





-మండల వ్యవసాయ శాఖ అధికారిణి,జోకా అమృత.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, సెప్టెంబర్, 09:**కౌలు రైతులు విధిగా కౌలు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత అన్నారు.

ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి,రాచపల్లి గ్రామాల్లో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ), పంట నమోదు అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డు పొందాలని,తాము సాగు చేస్తున్న పంట వివరాలను ఈ-క్రాప్‌లో కచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు.సీసీఆర్‌సీ కార్డు ద్వారా బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందడంతో పాటు ప్రభుత్వ పథకాలు,పంట బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మణి, కృష్ణ, గ్రామ పెద్దలు,రైతులు,కౌలు రైతులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి విశ్వకర్మ లబ్ధిదారుడికి రుణం. చంద్రమౌళి, ప్రసాద్...





✸ పీఎం విశ్వకర్మ రుణాలపై ప్రత్యేక క్యాంపులు...

✸ రిజెక్టెడ్ దరఖాస్తులపై లబ్ధిదారులతో సమీక్ష......

**శంఖవరం పెన్ పవర్ సెప్టెంబర్ 09:-** అర్హులందరికీ పిఎం విశ్వకర్మ రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎం ఎస్ ఎం ఈ డిపార్ట్మెంట్ నోడల్ ఆఫీసర్ చంద్రమౌళి తెలిపారు. డీఎఫ్ఎస్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం కింద రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురైన లబ్ధిదారుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించారు. ఎంఎస్ఎంఈ డిపార్ట్‌మెంట్ నోడల్ ఆఫీసర్ చంద్రమౌళి, యూనియన్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ఎల్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు, పెద్దాపురం ప్రాంతాల్లో ఈ క్యాంపులు నిర్వహించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో రుణం పొందని వారు, రుణం పొందేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారుల వివరాలను అధికారులు సేకరించారు. లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడి రుణాలు మంజూరు కాకపోవడానికి గల కారణాలు, దరఖాస్తుల్లో ఉన్న సమస్యలు, బ్యాంకు పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. పెద్దాపురం మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన క్యాంపులో సామర్లకోట, జగ్గంపేట, గండేపల్లి, పెద్దాపురం ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన క్యాంపులో ఏలేశ్వరం, కిర్లంపూడి, శంఖవరం, ప్రత్తిపాడు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ డిపార్ట్‌మెంట్ నోడల్ ఆఫీసర్ చంద్రమౌళి మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు తాము చేస్తున్న సంప్రదాయ వృత్తికి సంబంధించిన రుణాలకు సక్రమంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, బ్యాంకు నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి రుణం మంజూరయ్యేలా బ్యాంకు మేనేజర్లకు సూచనలు చేసినట్లు తెలిపారు. అర్హత ఉన్న లబ్ధిదారులు రుణ ప్రయోజనాన్ని పొందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

యూనియన్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ఎల్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ వారి అర్హతను బట్టి రుణాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రుణం పొందిన లబ్ధిదారులు ఆ మొత్తాన్ని తమ వృత్తి అభివృద్ధికి సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా మంచి రుణ చరిత్రను కొనసాగిస్తే భవిష్యత్తులో మరింత ఎక్కువ రుణ సదుపాయం పొందే అవకాశం ఉంటుందని ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకుని తమ సంప్రదాయ వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

చంద్రమౌళి, ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపుల ద్వారా రుణ దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను లబ్ధిదారులకు వివరించడంతో పాటు, అర్హత ఉన్నవారికి రుణాలు అందేలా సంబంధిత బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టారు.

## గిన్నిస్ రికార్డు విజేతలను సత్కరించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** కరాటేలో ప్రతిభ చాటుతూ గిన్నిస్ రికార్డు సాధించిన కాట్రావులపల్లి గ్రామ యువకులను జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన కోటంశెట్టి లావరాజు, ఏడాకుల శ్రీనివాస్ హైదరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ సాధించి గిన్నిస్ రికార్డు సాధించిన సందర్భంగా రమేష్ వారి స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడం నియోజకవర్గానికే గర్వకారణమని, ఇటువంటి ప్రతిభావంతులైన యువతను మరింతగా ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గిన్నిస్ రికార్డు సాధించిన లావరాజు, శ్రీనివాస్‌లను అభినందించి వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి గ్రామ అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, సూరంపాలెం బాలు, అడబాల వీరబాబు, వనం రాంబాబు, ఏనుగు రాజా, నార్ల దినేష్, దాడి మణికంఠ, సప్ప నాగరాజు, సప్పోరయ్య, పప్పు భావన ఋషి, దొడ్డి వెంకటరమణ, పులి ప్రసాద్, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, గుంటముక్కల చిన్న, కొలమూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## రాచపల్లి పి.హెచ్.సిలో ఈ-సంజీవని కార్యక్రమంపై పరిశీలన

✸ ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.



**కిర్లంపూడి /ప్రత్తిపాడు,పెన్ పవర్,సెప్టెంబర్, 09:**ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ బుధవారం పరిశీలించారు.వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఈ-సంజీవని కార్యక్రమం నిర్వహణకు పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న వసతులు,అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు,సిబ్బందితో కార్యక్రమం అమలుకు సంబంధించిన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.జాయింట్ కలెక్టర్ వెంట ప్రత్తిపాడు తహసీల్దార్ సూర్యప్రభ,జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత,డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రశాంతి,రాచపల్లి వైద్యులు డాక్టర్ గీత,డాక్టర్ ఉషశ్రీ,టీడీపీ నాయకులు బుద్ధరాజు గోపిరాజు,పంచాయతీ కార్యదర్శి,వీఆర్వో,స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ల పంపిణీ





**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,సెప్టెంబర్, 09:**ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రవేశిక స్థాయి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు,టీ-షర్టుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,సేవాభావం,బృంద స్ఫూర్తి,శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా శిక్షణ అందించినట్లు పాఠశాల అధినేత దాసం శేషారావు తెలిపారు.శిక్షణలో ప్రార్థనా గీతం,జెండా గీతం,స్కౌట్ చట్టాలు, యూనిఫాం విధానం,సెల్యూట్,మంచి అలవాట్లు,సేవాభావం,శారీరక వ్యాయామాలు,నాయకత్వం,బృందంగా పనిచేయడం వంటి అంశాలను నేర్పించినట్లు పేర్కొన్నారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,బాధ్యత,క్రమశిక్షణతో పాటు సమాజ సేవ పట్ల ఆసక్తి పెరిగిందన్నారు.పుస్తక జ్ఞానంతో పాటు జీవితానికి అవసరమైన విలువలను పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ,శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులను అభినందించారు.స్కౌట్ మాస్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ "బీ ప్రిపేర్డ్--ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండండి" అనే స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు దాకే సత్యనారాయణ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులు పొందాలి.
## -సింహాద్రిపురం,ముకొల్లు, రైతుల సమావేశంలో నాగం సుధామాధురి.



**కిర్లంపూడి,పెన్ పవర్, సెప్టెంబర్, 09:**వ్యవసాయ,రెవెన్యూ శాఖల సమన్వయంతో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం (సీసీఆర్‌సీ) జారీపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారిణి నాగం సుధామాదిరి తెలిపారు.సెప్టెంబర్ 9 నుంచి 16 వరకు అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా బుధవారం సింహాద్రిపురం,ముకొల్లు గ్రామాల్లో కౌలు రైతులతో సమావేశాలు నిర్వహించారు.భూమిలేని కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సీ పొందాలని వ్యవసాయశాఖ అధికారిణి సుధామాధురి సూచించారు.భూయజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేవలం 11 నెలల కాలపరిమితితో రెవెన్యూ శాఖ గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా సీసీఆర్‌సీ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.సీసీఆర్‌సీ కార్డులు పొందిన కౌలు రైతులకు నేరుగా ఎరువులు పొందడం,ఈ-పంట నమోదు,పంట నష్టం నమోదు,పంట రుణాలు పొందడం,పంటల బీమా పథకంలో చేరడం వంటి ప్రయోజనాలు అందుతాయని వివరించారు.కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ సీతారామమూర్తి,వీఏఏలు సునీత,దుర్గ,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వరుపుల తమ్మయ్య బాబు జన్మదినోత్సవ వేడుకలు.

- వి.టి. బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** లింగంపర్తి గ్రామంలో వరుపుల తమ్మయ్య బాబు 62వ జన్మదినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వి.టి. బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో లింగంపర్తి మెయిన్ సెంటర్ శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రం నందు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో ట్రస్ట్ హాస్పిటల్( కాకినాడ), శంకర్ నేత్రాలయం( విశాఖపట్నం), క్రౌన్ డెంటల్ క్లినిక్ (రాజమండ్రి), సత్య క్లినిక్ ఫిజియోథెరపీ( ఏలేశ్వరం) హాస్పిటల్స్ నుండి ప్రముఖ వైద్య నిపుణులు ప్రజలకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ఆర్ఎంపీ డాక్టర్లు రోగులకు తమ సేవలను అందించారు. వీటి బాబు ఫౌండేషన్ ఫౌండర్ వరుపుల తమ్మయ్య బాబు తనయుడు సాయికిరణ్ మాట్లాడుతూ తన తండ్రి తనకు చిన్నతనం నుండి నేర్పించిన మార్గం ప్రజాసేవలో ముందుకు వెళ్లడం అని రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండడమే కాకుండా కష్టం వచ్చిన ప్రతి ఒక్కరి వెంట నడవాలని సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ సాయికిరణ్ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి ( బాబు) మరొక విశిష్ట అతిథి ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉమ్మిడి వెంకట్రావు లింగంపర్తి లో గల వరుపులు తమ్మయ్య బాబు విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తరఫున దొంతంశెట్టి చంద్రశేఖర్, పాలేటి అనిల్ కుమార్, గోనపు నాగ శ్రీనివాస్, పెద్దిరెడ్డి వీరబాబు , కార్యకర్తలు పాల్గొన్నారు. తన ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన డిసిసిబి చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల రాజు, జ్యోతుల పెద్దబాబు, అలమండ చలమయ్య, ఎస్ జి వి సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు, కాంగ్రెస్ నాయకులు ఉమ్మిడి వెంకటరావు ఇలా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నియోజవర్గం, మండలం నుండి విచ్చేసిన తమ్మయ్య బాబు అభిమానులకు కార్యకర్తలకు నాన్నగారి ఆశయాల మేరకు కష్టించి పని చేయడంతో పాటు వెన్నంటే ఉంటానని హామీ ఇచ్చారు. మెగా మెడికల్ క్యాంపు అనంతరం తమ్మయ్య బాబు 62వ పుట్టినరోజు కేకు ను కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు లింగంపర్తి గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# పి.గన్నవరం నియోజకవర్గం మాచవరంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 9:** నీరు జీవం అయితే భూమి జీవితం. అందుకే ఈ రెండు కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రాష్ట్రంపై తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నది నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలోకి వెళ్లుతుందని
ఆ నీటిని వినియోగించు కోగలిగితే మనందరికీ ఎంతో ప్రయోజనం కలిగేదని మాచవరం పరిధిలో పందువారిపేటలో జరిగిన ప్రజావేదిక కార్యక్రమం లో పాల్గొని ప్రభుత్వం రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందచేసారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయానికి మాత్రమే పరిమితం కాకుండా... ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చేలా చేయటమే పాలన అన్నారు.
అందుకే ప్రతీ నెలలోనూ వీలైనన్ని సార్లు ప్రజల మధ్యకు వచ్చి వారి బాగోగులు తెలుసుకుంటున్నాను. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన పైనే ప్రధానంగా దృష్టి సారించి పాలన అందిస్తున్నాం. ప్రతీ నెలా మొదటి తేదీనే పేదల సేవలో పేరిట పెన్షన్ అందిస్తూ ప్రజల్ని కలుస్తున్నాను. పీ4తో సామాజిక భాద్యత కింద వారి జీవన ప్రమాణాలు పెంచే ప్రయత్నం చేస్తున్నాం. అభివృద్ధి చేయాలి, సంపద సృష్టించాలి. జీవన ప్రమాణాలు పెంచి అంతా గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతీ మూడో శనివారం, స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం కింద చెత్త రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా పని చేస్తున్నాం. చెత్తను సంపదగా మార్చటంతో పాటు సర్క్యులర్ ఎకానమీ దిశగా కృషి చేస్తున్నాం.
ఇక నెలలో నాలుగో శనివారం ప్రజారోగ్యంపై అవగాహన కల్పించేలా సంజీవని కార్యక్రమం ద్వారా ప్రజలకు వద్దకు వస్తున్నానని అన్నారు. ప్రతీ ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడేలా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. మీ భూమిపై మీకు హక్కు కల్పించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. గత పాలకులు రికార్డులు తారుమారు చేసి ధ్వంసం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల భూముల్ని కాజేసే ప్రయత్నం చేశారు. అందుకే మేం అధికారంలోకి వస్తూనే ఆ చట్టాన్ని రద్దు చేశాం. పూర్వీకులు ఇచ్చిన భూములకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలపై గత పాలకులు వాళ్ల ఫోటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపైనా బొమ్మల పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. ఖరీదైన గ్రానైట్ రాళ్లపై బొమ్మలేసుకున్నారు. ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని 22 ఏ జాబితాలో పెట్టేసి ఇబ్బందులు పెట్టారు. అందుకే పటిష్టంగా రీసర్వే చేసి ఎక్కడా అవకతవకలు లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నాం.
ఈ కేవైసీ, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ లాంటి భద్రతా ఫీచర్లను పెట్టి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## గండేపల్లిలో ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు

**గండేపల్లి, పెన్ పవర్, సెప్టెంబర్ 09:**మండల కేంద్రమైన గండేపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు ఐదు రోజుల పాటు ఎంతో వైభవంగా సాగాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని వీధుల్లో శోభాయాత్రగా ఊరేగించారు. డిజే శబ్దాలు, రంగురంగుల విద్యుత్ దీపాల కాంతుల నడుమ సాగిన ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఊరేగింపునకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గురువారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నసంతర్పణ (మహా అన్నదానం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజా తీర్పే సమాధానం



**రామచంద్రపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడేళ్ల క్రితం ఎదుర్కొన్న అక్రమ అరెస్టు ఘటనపై ప్రజలే తగిన తీర్పు ఇచ్చారని కూటమి పార్టీల సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం అన్నారు. కక్షసాధింపు రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు జరిగిన రోజును పురస్కరించుకుని బుధవారం సాయంత్రం రామచంద్రపురంలోని టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి ఆనాటి ఘటనను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున రాష్ట్ర ప్రజలకు అంకితభావంతో సేవలందించిన జాతీయ స్థాయి నాయకుడు చంద్రబాబు నాయుడిని రాజకీయ కక్షతో అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే స్వరాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో అప్పటి వైసీపీ ప్రభుత్వంవ్యవహరించిందన్నారు. నంద్యాలలో చంద్రబాబు అరెస్టు ఘటన దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులను కలచివేసిందని తెలిపారు.
చంద్రబాబు అరెస్టు వార్త దేశ, విదేశాల్లోని తెలుగు ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఐటీ నిపుణులు, మేధావులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అరెస్టును ఖండించారని గుర్తుచేశారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ నిరసనను వ్యక్తం చేశారని చెప్పారు. జైలులో ఉన్న సమయంలోనూ చంద్రబాబు ధైర్యం కోల్పోకుండా న్యాయవ్యవస్థపై విశ్వాసంతో చట్టపరమైన పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. ఒక వ్యక్తిని జైలులో పెట్టవచ్చేమో కానీ ఆయన ఆలోచనలను, ప్రజల విశ్వాసాన్ని బంధించడం సాధ్యం కాదని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీశంకర్ అన్నారు. చంద్రబాబుపై జరిగిన అన్యాయానికి ప్రజలే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడిన వారిని ప్రజలు అధికారానికి దూరం చేశారని, జగన్ పాలనకు ముగింపు పలికి కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగించారని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం ముందడుగు వేస్తోందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్న నాయకత్వానికి ప్రజలు మరోసారి మద్దతు పలికారన్నారు.ప్రజల విశ్వాసం, న్యాయవ్యవస్థపై నమ్మకం, సత్యం పట్ల నిబద్ధత చివరకు విజయం సాధించాయని వాసంశెట్టి సత్యం అన్నారు. కుట్రలు, కుతంత్రాలు తాత్కాలికంగా ఇబ్బందులు సృష్టించవచ్చేమో కానీ ప్రజా నాయకత్వాన్ని శాశ్వతంగా అణచివేయలేవని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో చందమామ వాసు, కవల నానాజీ, కట్టా నాగేశ్వరరావు, జాస్తి విజయలక్ష్మి, అక్కల ఠాగూర్, నారపరెడ్డి బలరాం, పోనకల చంటి, ఏలూరు ఏసుదాసు, పదం శ్రీరామచంద్రమూర్తి, దొమ్మలపాటి విజయలక్ష్మితో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించారు.

# జగ్గంపేటలో నిజం గెలిచింది కార్యక్రమం

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 9**: జగ్గంపేటలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిజం గెలిచింది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై 53 కొవ్వొత్తులతో దీపాలు వెలిగించే కార్యక్రమం నిర్వహించారు. 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, 53 రోజుల తర్వాత అక్టోబర్ 31న రాజమండ్రి జైలు నుంచి విడుదల ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9 రాష్ట్ర చరిత్రలో చీకటి రోజు అని, నాలుగున్నర దశాబ్దాలు అవినీతి మరక లేని నాయకుడిపై ఎటువంటి ఆధారాలు లేకుండా వైసీపీ ప్రభుత్వం చేసిన కక్ష సాధింపు చర్య ఇది అని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతి జరగలేదని కోర్టులో తేలిపోయింది. ఏ దర్యాప్తు సంస్థ ఆధారాలు చూపలేకపోయింది. క్లీన్ చిట్ వచ్చింది. నిజం గెలిచింది అని అన్నారు. 53 రోజులు ఒక వ్యక్తికి పడిన శిక్ష కాదు, రాష్ట్రం మొత్తం అనుభవించిన శిక్ష. ప్రజాబలం ఉన్న చంద్రబాబును కేసులతో అణగదొక్కాలని చూస్తే 2024 ఎన్నికల్లో ప్రజాబలంతో ఘన విజయం సాధించాడు. నిజాయితీకి ఓటమి లేదని రుజువైంది. వ్యవస్థలను విధ్వంసం చేసిన జగన్ ను ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి మారలేదు. 16 వేల డీఎస్సీ పోస్టులను 300 కేసులతో అడ్డుకున్నారు. అమరావతి, పోలవరం లాంటి ప్రాజెక్టులను అడ్డుకున్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారంతో చిచ్చు పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, పాండ్రంగి రాంబాబు, గెద్దాడ సత్యవేణి, వేములకొండ జోగారావు, పీ లా




మహేష్, సాంబత్తుల చంద్రశేఖర్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# రీ సర్వే పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకుంటాం





మండల పరిషత్ సమావేశంలో తహసిల్దార్ వెంకట భాస్కర్

**(గొల్లప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ :9)**గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీ సర్వేలో చోటుచేసుకున్న పొరపాట్లను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తహసిల్దార్ వెంకట భాస్కర్ తెలిపారు. బుధవారం గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరిగెల అచ్చియమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల,పట్టణ పరిధిలోని పలు గ్రామాల్లో రీ సర్వే సందర్భంగా తెలియని వ్యక్తులను సర్వేయర్లుగా నియమించి వందల ఎకరాల భూములను అతి తక్కువ సమయంలో సర్వే చేయడంతో అనేక తప్పులు చోటుచేసుకున్నాయన్నారు. జాయింట్ ఎల్‌పీఎంలు ఏర్పడటంతో పాటు ఒకరి భూములు మరొకరి పేర్లపై ఆన్‌లైన్‌లో నమోదైన ఘటనలు ఉన్నాయని తెలిపారు. దీంతో భూముల వివరాలు సరిచేయించుకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనన్నారు. రీ సర్వే కారణంగా భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు రావడంతో ఎరువులు పొందడంతో సహా పలు ప్రభుత్వ పథకాల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ రీ సర్వే పొరపాట్లను గుర్తించి భూ రికార్డులను సరిచేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతుల అంగీకారంతో కొంతమేర పొరపాటులను సరి చేశామని వివరించారు. ఎంపీడీవో సాలెట్ రాజు మాట్లాడుతూ మండల పరిషత్ ఆదాయాన్ని పెంచే చర్యల్లో భాగంగా కార్యాలయం ఎదుట నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లోని 5 షాపులను త్వరలో అద్దెకు ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో ఒక షాపును దివ్యాంగులకు,మరో షాపును ఎస్సీ వర్గానికి కేటాయిస్తామని మిగిలిన మూడు షాపులకు జనరల్ కేటగిరీలో వేలం నిర్వహిస్తామని చెప్పారు. జడ్పీటీసీ ఉలవకాయల నాగ లోవరాజు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మండల అభివృద్ధికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి పన్నుల బకాయిలు చెల్లిస్తేనే పింఛన్ దరఖాస్తులను ఆన్లైన్ చేస్తామని కొంతమంది పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో పింఛన్ల దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ ఇంటి పన్ను బకాయిలకు పింఛన్ దరఖాస్తులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 60 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరి పింఛన్ దరఖాస్తు ఆన్లైన్ చేస్తామని తెలిపారు. పాడి గేదెలకు ఇన్సూరెన్స్ సదుపాయం లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీపీ అచ్చియమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఏకే మల్లవరం గ్రామంలో చెరువులో కూరుకుపోయి మూడు గేదెలు మృతి చెందాయని అన్నారు. వాటికి భీమా లేకపోవడంతో పాడి పై ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పశువులకు తక్షణమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని చేబ్రోలు పశు వైద్యాధికారి ప్రసన్నను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి కెవివి సత్యనారాయణ,మండల విద్యాశాఖ అధికారి వెన్నా శ్రీనివాస్,పంచాయతీరాజ్ ఏఈ మోహన్ రావు,ఇరిగేషన్ ఏఈ పద్మజ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

**పాలకవర్గానికి సన్మానం :**మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం గొడుగు త్వరలోనే ఉండడంతో అధికారులు మండల పరిషత్ సిబ్బంది పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ అరిగెల అచ్చియమ్మ రామన్న దొర, జడ్పిటిసి ఉలవకాయల నాగ లోవరాజు, వైస్ ఎంపీపీ నేమాని ఆదిష్ణు తో పాటు ఆయా గ్రామాల ఎంపీటీసీలను సాలువ కప్పి మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు

## చంద్రబాబు అక్రమ అరెస్టే జగన్ పతనానికి నాంది

కుట్రలు ఓడాయి.. సత్యం గెలిచింది.. 'నిజం గెలిచింది' కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు






**(గొల్లప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 9)**గొల్లప్రోలు తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'నిజం గెలిచింది' కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలులో టీడీపీ శ్రేణులు ఆయన అరెస్టు నాటి పరిణామాలను గుర్తుచేసుకున్నారు. గొల్లప్రోలు పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు 53 కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ.. ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు నాయుడిపై అప్పటి వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపించారు. టీడీపీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో చేసిన ఆ అరెస్టే చివరకు జగన్ పతనానికి నాంది పలికిందన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేసి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన యువనేత నారా లోకేష్‌ను సుబ్బారావు అభినందించారు. కష్టకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం కల్పిస్తూ లోకేష్ ముందుండి కార్యకర్తలు పోరాడారని పేర్కొన్నారు. 'జగన్ ప్రిజనరీ.. చంద్రబాబు విజనరీ' అనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమైందని సుబ్బారావు అన్నారు. చంద్రబాబుకు ప్రజలు అండగా నిలిచి 2024 ఎన్నికల్లో కూటమికి 164 సీట్లతో చారిత్రాత్మక విజయాన్ని అందించారని తెలిపారు. చంద్రబాబుపై నమోదైన కేసుల విషయంలో న్యాయస్థానాల్లో ఆయనకు ఊరట లభించడంతో చివరకు 'నిజమే గెలిచింది' అని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైందని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారని గుర్తుచేశారు. రాజమండ్రికి చంద్రబాబును తరలిస్తున్న సమయంలో ప్రజలు అడ్డుగా నిలిచినా, న్యాయవ్యవస్థపై తనకు ఉన్న నమ్మకాన్ని చాటుతూ చంద్రబాబు ప్రజలకు చేతులు జోడించి సంయమనం పాటించాలని సూచించారని తెలిపారు. రాజమండ్రి జైలు గోడల మధ్య చంద్రబాబు ఉన్న ప్రతి రోజు బయట ప్రజల్లో ఆగ్రహం మరింత పెరిగిందని సుబ్బారావు అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ధైర్యం కోల్పోకుండా ఆయన చూపిన పట్టుదల పార్టీ శ్రేణులకు, ప్రజలకు కొండంత అండగా నిలిచిందన్నారు. అక్రమ అరెస్టుతో ఒక నాయకుడిని, ఆయన ఆశయాలను బంధించలేరని కాలం నిరూపించిందని పేర్కొన్నారు. "అసత్యం, కుట్రలు, అక్రమాలు ఓడిపోయాయి.. చివరకు సత్యమే గెలిచింది. రాబోయే రోజుల్లో వైసీపీకి ప్రజలు మరింత గుణపాఠం చెప్పనున్నారు. ఈసారి జగన్ రెడ్డికి 11 స్థానాలు కూడా రావడం కష్టమే" అని గుండ్ర సుబ్బారావు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మహత్యలను పూర్తిగా నివారించవచ్చు



- విద్యార్థులు సమస్యలను మనసులో దాచుకోకుండా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలి
- పి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో సూసైడ్ ప్రివెన్షన్ డే కార్యక్రమం

**కాకినాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** ఆత్మహత్యలను పూర్తిగా నివారించవచ్చని,జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని వైద్య నిపుణులు విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత, విద్యా, కుటుంబ,ఆర్థిక, సంబంధాలకు సంబంధించిన సమస్యలు, ఒత్తిళ్లు ఎదురైనప్పుడు వాటిని మనసులో దాచుకోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, వైద్యులు, కౌన్సిలర్లతో మాట్లాడి అవసరమైన సహాయం పొందాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించేందుకు కాకినాడలోని పి.ఆర్. ప్రభుత్వ కళాశాల (ఎ)లో హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో, జంతుశాస్త్రం, ఆక్వాకల్చర్ విభాగాల సహకారంతో బుధవారం "సూసైడ్ ప్రివెన్షన్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.కె. మెహర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు అత్యంత బాధాకరమని,వాటిని నివారించేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక, వ్యక్తిగత, విద్యా, కుటుంబపరమైన ఒత్తిళ్లను గుర్తించి, అవసరమైన సమయంలో కౌన్సిలింగ్,మానసిక సహాయం అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. సమస్యలను ఒంటరిగా భరించకుండా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలని సూచించారు. రంగరాయ మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ కృష్ణ వాసన్, డాక్టర్ అఖిల ఎస్., డాక్టర్ వి. కాటన్, డాక్టర్ భరత్ రంజన్, డాక్టర్ నిస్సి, డాక్టర్ అనురాధ్ శర్మ తదితర వైద్యులు విద్యార్థులతో మాట్లాడారు. ఆత్మహత్యల నివారణ, మానసిక ఒత్తిడిని అధిగమించే మార్గాలు, సమస్యలను సానుకూలంగా ఎదుర్కోవడం, ఆత్మహత్యల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. "బ్రేకింగ్ ది నేరేటివ్ ఆఫ్ సూసైడ్" అనే అంశంపై డాక్టర్ వి. కాటన్ విద్యార్థులతో విస్తృతంగా చర్చించారు. ఆత్మహత్య అనేది ఏ సమస్యకూ పరిష్కారం కాదని, క్లిష్ట పరిస్థితుల్లో సరైన సమయంలో సహాయం కోరితే వాటి నుంచి బయటపడే అవకాశం ఉంటుందని వివరించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు,ఉపాధ్యాయులు,వైద్యులు, కౌన్సిలర్ల సహకారంతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ఆత్మహత్యలను నివారించేందుకు సమాజంలో అవగాహన,సకాలంలో సహాయం, పరస్పర మద్దతు ఎంతో కీలకమని చెప్పారు. నేషనల్ సూసైడ్ ప్రివెన్షన్ బోర్డు సభ్యుడు, సైకియాట్రిస్ట్ డాక్టర్ కృష్ణ వాసన్ మాట్లాడుతూ దేశంలో ఆత్మహత్యల సంఖ్య ఆందోళనకరంగా ఉందన్నారు. ముఖ్యంగా పురుషుల్లో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, విద్యా ఒత్తిడి, సంబంధాల్లో సమస్యలు, నిరాశ, ఒంటరితనం వంటి అనేక అంశాలు వ్యక్తుల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయని వివరించారు. సమస్యలను గుర్తించి ప్రారంభ దశలోనే మద్దతు, కౌన్సిలింగ్ అందించడం ద్వారా ప్రమాదకర పరిస్థితులను నివారించ వచ్చన్నారు. కళాశాల హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ బి. ఎలియా మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచడం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా ప్రోత్సహించడం, ఆత్మహత్యల నివారణపై శాస్త్రీయ అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. జంతుశాస్త్ర విభాగాధిపతి బి.ఎ. అలీబాబా, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ కూడా విద్యార్థులతో మాట్లాడి మానసిక ఆరోగ్యం, సమస్యలను సానుకూలంగా ఎదుర్కొనే విధానాలపై సూచనలు చేశారు. అనంతరం వైద్యులు విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. మానసిక ఒత్తిడి, జీవితంలో ఎదురయ్యే సవాళ్లు, వాటిని సానుకూలంగా ఎదుర్కొనే మార్గాలపై విద్యార్థులు చురుకుగా చర్చలో పాల్గొన్నారు. "మాట్లాడండి -- సహాయం కోరండి -- జీవితాన్ని కాపాడండి" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.




## చంద్రబాబు అక్రమ అరెస్ట్.. జగన్ పతనానికి నాంది

- తెలుగు ప్రజల చరిత్రలో సెప్టెంబర్ 9 బ్లాక్ డే
- ఎంపీ సానా సతీష్ బాబు





**కాకినాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 9:** ఐదు దశాబ్దాలుగా మచ్చలేని ప్రజా జీవితం కొనసాగిస్తున్న టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నాటి వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన సెప్టెంబర్ 9వ తేదీ తెలుగు ప్రజల చరిత్రలో ఒక చీకటి రోజని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం కాకినాడలోని తన కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో కలిసి 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 53 కొవ్వొత్తులు వెలిగించి సెప్టెంబర్ 9ను 'బ్లాక్ డే'గా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్ట్ చేసి టీడీపీని దెబ్బతీయాలని నాటి వైసీపీ ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు. అయితే ఆ ప్రయత్నం చివరకు ప్రజా ఉద్యమంగా మారిందని, చంద్రబాబుకు మద్దతుగా తెలుగు ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారని గుర్తుచేశారు. ఈ ప్రజా ఉద్యమమే చివరకు వైసీపీ పతనానికి నాంది పలికిందన్నారు. చంద్రబాబు నాయుడు 53 రోజుల అనంతరం జైలు నుంచి విడుదలైన సమయంలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారని, కడిగిన ముత్యంలా ఆయన బయటకు వచ్చారని సానా సతీష్ బాబు పేర్కొన్నారు. అదే సమయంలో వైసీపీ పతనం ప్రారంభమైందని అన్నారు. చంద్రబాబుకు న్యాయం జరగాలని, నిజం గెలవాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు, అభిమానులు ఆకాంక్షించారని తెలిపారు. కష్టకాలంలో తెలుగు జాతి మొత్తం చంద్రబాబుకు అండగా నిలిచిందని చెప్పారు. సెప్టెంబర్ 9ను చీకటి రోజుగా గుర్తుచేసుకుంటూనే, ఆ చీకటిని ఛేదించిన సత్యానికి ప్రతీకగా 'నిజం గెలిచింది' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని ఎంపీ తెలిపారు. ప్రజల మద్దతు, న్యాయంపై విశ్వాసంతో చంద్రబాబు పోరాటం కొనసాగించారని, చివరకు సత్యమే విజయం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో అరగేళ్ల శ్రీనివాసరావు (బున్ని), తోట నవీన్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, న్యూటన్ ఆనంద్, ఎంపీ కార్యాలయ ఇన్‌చార్జ్ మేక లక్ష్మణ్, ముమ్మడి వెంకటేశ్వర్లు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, అంకమ్మరెడ్డి రామనాయుడు, బొబ్బిలి గోవింద్, కామడి దశరథ్, దేవు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై టీడీపీ నాయకులు కొవ్వొత్తులు ప్రదర్శన




**సామర్లకోట రూరల్ వేట్లపాలెం., పెన్ పవర్, సెప్టెంబర్ 9:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడేళ్ల క్రితం ఎదుర్కొన్న అక్రమ అరెస్టు ఘటనపై ప్రజలే తగిన తీర్పు ఇచ్చారని టీడీపీ సీనియర్ నేత గుమ్మళ్ళ రామకృష్ణ. అన్నారు. కక్షసాధింపు రాజకీయాలకు ప్రజలు చరమగీతం పాడి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు జరిగిన రోజును పురస్కరించుకుని బుధవారం సాయంత్రం వేట్లపాలెం గ్రామంలో టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి ఆనాటి ఘటనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మళ్ళ రామకృష్ణ మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం ఇదే రోజున రాష్ట్ర ప్రజలకు అంకితభావంతో సేవలందించిన జాతీయ స్థాయి నాయకుడు చంద్రబాబు నాయుడిని రాజకీయ కక్షతో అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే స్వరాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో అప్పటి వైసీపీ ప్రభుత్వంవ్యవహరించిందన్నారు. చంద్రబాబు అరెస్టు ఘటన దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులను కలచివేసిందని తెలిపారు. చంద్రబాబు అరెస్టు వార్త దేశ, విదేశాల్లోని తెలుగు ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఐటీ నిపుణులు, మేధావులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అరెస్టును ఖండించారని ఆయన వ్యక్తశీ చేశారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ నిరసనను వ్యక్తం చేశారని చెప్పారు. జైలులో ఉన్న సమయంలోనూ చంద్రబాబు ధైర్యం కోల్పోకుండా న్యాయవ్యవస్థపై విశ్వాసంతో చట్టపరమైన పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు.
ఒక వ్యక్తిని జైలులో పెట్టవచ్చేమో కానీ ఆయన ఆలోచనలను, ప్రజల విశ్వాసాన్ని బంధించడం సాధ్యం కాదని రామకృష్ణ అన్నారు చంద్రబాబుపై జరిగిన అన్యాయానికి ప్రజలే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడిన వారిని ప్రజలు అధికారానికి దూరం చేశారని, జగన్ పాలనకు ముగింపు పలికి కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగించారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం ముందడుగు వేస్తోందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్న నాయకత్వానికి ప్రజలు మరోసారి మద్దతు పలికారన్నారు. ప్రజల విశ్వాసం, న్యాయవ్యవస్థపై నమ్మకం, సత్యం పట్ల నిబద్ధత చివరకు విజయం సాధించాయని గుమ్మల రామక్రష్ణ అన్నారు.
ఈ కార్యక్రమంలో.. గోలి శ్రీరాముల.. మట్టపర్తి కృష్ణ. నవీన్... గోల వెంకటేశ్వర రావు.. రాజ... వల్లూరి లక్ష్మణ్ రావు...

## ఒక్క పరుగుతో శతకం మిస్ చేసుకున్న తిలక్.. హాఫ్ సెంచరీ చేజార్చుకున్న తెలంగాణ డీజీపీ కొడుకు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ పోరులో సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మకు తీరని గుండెకోత మిగిలింది. ఈస్ట్ జోన్ నమోదు చేసిన 708 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒంటరి పోరాటం చేసిన తిలక్, కేవలం ఒక్క పరుగు దూరంలో (99 రన్స్ వద్ద) శతకాన్ని చేజార్చుకున్నాడు. రోజంతా ఈస్ట్ జోన్ బౌలర్ల సహనాన్ని పరీక్షించి, వీరోచితంగా పోరాడిన తిలక్.. నర్వస్ నైంటీస్‌లో సెంచరీకి ఒక్క అడుగు దూరంలో ఔట్ కావడంతో మైదానంలోనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. తిలక్ వర్మ సెంచరీ మిస్ కావడంతో సౌత్ జోన్ డ్రెస్సింగ్ రూమ్‌తో పాటు అభిమానులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు.మరోవైపు ఈ మ్యాచ్‌లో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ కుమారుడైన చామ మిలింద్ కూడా దురదృష్టవశాత్తూ తన హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. సౌత్ జోన్ వికెట్లు వరుసగా పడుతున్న టైంలోనే క్రీజులోకి వచ్చిన మిలింద్, కెప్టెన్ తిలక్ వర్మతో కలిసి 78 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 68 బంతుల్లో 7 ఫోర్లతో 43 రన్స్ చేసి ఊపుమీదున్న మిలింద్, స్పిన్నర్ శిఖర్ మోహన్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి, బ్యాటింగ్‌లోనూ 43 రన్స్ చేసిన మిలింద్ పోరాటం అభినందనీయమైనప్పటికీ, కేవలం 7 పరుగుల తేడాతో అర్ధ శతకం మిస్ అవ్వడం అతనికి తీవ్ర నిరాశ మిగిల్చింది.

**ఫాలో-ఆన్ గండంలో సౌత్ జోన్.. ఈస్ట్ జోన్ పేసర్ల దాడి:**

ఈ ఇద్దరు కీలక ప్లేయర్స్ ఔట్ కావడంతో సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్ ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. ఈస్ట్ జోన్ నిర్దేశించిన 509 పరుగుల ఫాలో-ఆన్ మార్కును చేరుకోవడంలో సౌత్ జోన్ దారుణంగా ఫెయిల్ అయింది. ఈస్ట్ జోన్ స్టార్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కొట్టిన డబుల్ సెంచరీకి తోడు మహమ్మద్ షమీ, ముకేష్ కుమార్ ప్రాణాంతకమైన స్పెల్స్‌తో విరుచుకుపడటంతో సౌత్ జోన్ లోయర్ ఆర్డర్ క్యూ కట్టింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లోనే ఈస్ట్ జోన్ ఊహించని స్థాయిలో భారీ ఆధిక్యాన్ని సాధించి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించింది.

**వైభవ్ ఆల్-టైమ్ రికార్డ్.. దులీప్ ట్రోఫీ విన్నర్‌గా ఈస్ట్ జోన్:**

తిలక్ వర్మ సెంచరీ చేజారడం, చామ మిలింద్ పోరాటం ముగియడంతో ఈస్ట్ జోన్ దులీప్ ట్రోఫీ 2026 ఛాంపియన్‌గా నిలవడం ఇప్పుడు కేవలం లాంఛనంగా

మారింది. ఈ చారిత్రాత్మక విజయంతో 15 ఏళ్ల యంగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ దులీప్ ట్రోఫీ టైటిల్ గెలిచిన అత్యంత పిన్న వయస్కుడైన (యంగెస్ట్) ఆటగాడిగా ఆల్-టైమ్ రికార్డు సృష్టించబోతున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే 708 పరుగుల భారీ స్కోరుతో సౌత్ జోన్ వెన్నువిరిచిన ఈస్ట్ జోన్, దులీప్ ట్రోఫీ విజేతగా నిలిచి సరికొత్త చరిత్ర రాయడానికి రెడీ అయింది.

## ఐదు నెలల తర్వాత హార్దిక్ రీఎంట్రీ.. సాయి సుదర్శన్‌కు చోటు: ఇండియాఏ స్క్వాడ్ ఇదిగో!




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా సుమారు ఐదు నెలల విరామం తర్వాత మళ్లీ పోటీ క్రికెట్‌లోకి అడుగు పెట్టబోతున్నాడు. వచ్చే నెల పుదుచ్చేరి వేదికగా ఆస్ట్రేలియా ఏ జట్టుతో జరగనున్న వైట్ బాల్ సిరీస్ కోసం బీసీసీఐ ఎంపిక చేసిన ఇండియా ఏ టీమ్ లో పాండ్యాకు చోటు లభించింది. అక్టోబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ 3 వన్డేల సిరీస్‌లో హార్దిక్ పాల్గొనడం అతడి ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఇండియా ఏ జట్టులో ఎంపికవ్వడంతో వెస్టిండీస్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు పాండ్యా దూరం కానున్నాడు.

**కెప్టెన్లుగా రుతురాజ్ గైక్వాడ్, దేవదత్ పడిక్కల్:**

ఆస్ట్రేలియా ఏ జట్టుతో జరిగే ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్ కోసం బీసీసీఐ ఇద్దరు యంగ్ స్టార్లకు సారథ్య బాధ్యతలు అప్పగించింది. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి ప్రారంభమయ్యే రెండు మల్టీ-డే (4 రోజుల) మ్యాచ్‌ల సిరీస్‌కు కర్ణాటక స్టార్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇటీవల శ్రీలంక టెస్టు పర్యటనలో నంబర్-3 స్థానంలో వరుసగా రెండు సెంచరీలు కొట్టిన పడిక్కల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఇక అక్టోబర్ 6 నుంచి జరిగే 50 ఓవర్ల వన్డే సిరీస్‌కు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా ఎంపిక కాగా, పడిక్కల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

**ఫిట్‌నెస్ టెస్ట్ పాసైతేనే గ్రౌండ్‌లోకి.. వెస్టిండీస్ సిరీస్‌కు పాండ్యా దూరం:**

హార్దిక్ పాండ్యా రాక కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నప్పటికీ, వైట్ బాల్ సిరీస్ లో అతను ఆడటం అనేది ఎన్‌సీఏ (బీజూా) ఇచ్చే ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌పైనే మాత్రమే ఆధారపడి ఉంది. ఒకవేళ పాండ్యా పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తే మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఇండియా ఏ తరఫున ఆస్ట్రేలియా ఏపై విరుచుకుపడేందుకు సిద్ధమవుతాడు. ఆసియా గేమ్స్ క్యాంపెయిన్, విండీస్ సిరీస్ ల నేపథ్యంలో సీనియర్ ప్లేయర్స్ అందుబాటులో లేకపోవడంతో యంగ్ ప్లేయర్లను, ఐపీఎల్ 2026లో మెరిసిన స్టార్లను ఎంపిక చేసినట్లు బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ల కమిటీ స్పష్టం చేసింది.

**ఇండియా 'ఏ' పూర్తి స్క్వాడ్స్:**

మల్టీ-డే జట్టు (4 రోజుల మ్యాచ్‌లు): దేవదత్ పడిక్కల్ (కెప్టెన్), సాయి సుదర్శన్ (వైస్ కెప్టెన్), అమన్ మోఖడే, ఆయుష్ పాండే, యశ్ రాథోడ్, షేక్ రషీద్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), షామ్స్ ములానీ, తనుష్ కొటియాన్, తుషార్ దేశ్‌పాండే, అంశుల్ కంబోజ్, ప్రాఫుల్ హింగే, ఎన్ జగదీసన్ (వికెట్ కీపర్), నాచికేత్ భుతే, వి వైశాఖ్.

వన్డే జట్టు (50 ఓవర్ల సిరీస్): రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), దేవదత్ పడిక్కల్ (వైస్ కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్య, సాయి సుదర్శన్, రజత్ పటీదార్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), నిశాంత్ సింధు, విప్రాజ్ నిగమ్, అర్షిన్ కులకర్ణి, అర్షద్ ఖాన్, నమన్ ధీర్, హార్దిక్ పాండ్యా (ఫిట్‌నెస్‌కు లోబడి), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), గుర్జాప్‌నీత్ సింగ్, యశ్ ఠాకూర్.

## దులీప్ ట్రోఫీ: ఇషాన్ కిషన్ మరోసారి విధ్వంసం.. ఈస్ట్ జోన్‌కు 584 పరుగుల భారీ ఆధిక్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో సౌత్ జోన్‌పై ఈస్ట్ జోన్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి తన పట్టును మరింత బిగించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా బుధవారం జరిగిన నాలుగో రోజు ఆటలో, కెప్టెన్ ఇషాన్ కిషన్ (80), శిఖర్ మోహన్ (52) అద్భుతమైన హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో ఆట ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ ఏకంగా 584 పరుగుల భారీ ఆధిక్యం సాధించి, టైటిల్‌ను దాదాపు ఖాయం చేసుకుంది.

**ఇషాన్, మోహన్ అద్భుత భాగస్వామ్యం**

తొలి ఇన్నింగ్స్‌లో 372 పరుగుల భారీ ఆధిక్యం ఉన్నప్పటికీ, ఈస్ట్ జోన్ ఫాలో ఆన్ విధించకుండా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. అయితే, ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (8), అభిమన్యు ఈశ్వరన్ (0) విఫలమవడంతో ఆరంభంలో తడబడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్, శిఖర్ మోహన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 170 బంతుల్లో 126 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ తనదైన శైలిలో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించాడు. కేవలం 98 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 80 పరుగులు చేశాడు. విజయ్ వేసిన ఒకే ఓవర్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 20 పరుగులు రాబట్టి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మరో భారీ షాట్‌కు ప్రయత్నించి కిషన్ ఔటవగా, నిలకడగా ఆడిన శిఖర్ మోహన్ (52) కూడా పెవిలియన్ చేరాడు.

**ఒక్క పరుగుతో శతకం చేజార్చుకున్న తిలక్ వర్మ**

అంతకుముందు, ఉదయం సెషన్‌లో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన సౌత్ జోన్ 336 పరుగులకు ఆలౌటైంది.

కెప్టెన్ తిలక్ వర్మ అద్భుత పోరాట పటిమ కనబరిచాడు. అయితే, దురదృష్టవశాత్తూ ఒక్క పరుగు తేడాతో తన తొమ్మిదో ఫస్ట్‌క్లాస్ సెంచరీని చేజార్చుకున్నాడు. 99 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కౌనైన్ ఖురేషీ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి నిరాశగా వెనుదిరిగాడు. మరో ఎండ్‌లో సీవీ మిలింద్ (43) అతనికి చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత సౌత్ జోన్ ఇన్నింగ్స్ త్వరగా ముగిసింది. ముఖేష్ కుమార్ 3 వికెట్లతో రాణించాడు.

నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఈస్ట్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. కుమార్ కుశాగ్ర (34 నాటౌట్), ఖురేషీ (26 నాటౌట్) క్రీజులో ఉన్నారు. చివరి రోజు ఆట నామమాత్రమే కాగా, ఈస్ట్ జోన్ విజయం లాంఛనమేనని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## వార్‌లో 'దాదా' బాలకృష్ణ.. 3 నెలల ముందే 'కింగ్' గేమ్ స్టార్ట్!





ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో ముగ్గురు అగ్ర కథానాయకుల మధ్య భారీ పోరు షురూ అయింది. ఇది నువ్వా నేనా? అంటూ సాగే ఒక భీకర సమరం. టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జున నటిస్తున్న మైలురాయి చిత్రం 'కింగ్ 100' బరిలోకి దిగుతుండగా, నటసింహం నందమూరి బాలకృష్ణ తన మాస్ యాక్షన్ పవర్ ప్యాక్డ్ 'దాదా' తో పోటీపడుతున్నారు. వీరికి తోడు బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ తన మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ -కింగ్-తో బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమయ్యారు. డిసెంబర్ 24నే ఈ ముగ్గురూ తమ సినిమాలను విడుదల చేస్తుండటంతో ఆ తేదీకి దాదాపు మూడు నెలల ముందే తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల ఆధిపత్య పోరు - బిజినెస్ గేమ్ హోరాహోరీగా ప్రారంభమైంది.అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 100వ చిత్రంగా 'ఖఱఅస్త్ర100'ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "నాతో డబ్బు లేనప్పుడు లూజర్ అన్నారు.. డబ్బు ఉన్నప్పుడు కింగ్ అన్నారు.. కానీ నా గుర్తింపు డబ్బు కంటే శక్తివంతమైనది" అనే కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రం.. ఒక మనిషి అధికారం - స్వయంకృషితో ఎదిగిన ప్రయాణాన్ని అత్యంత గ్రిప్పింగ్‌గా ఆవిష్కరించబోతోంది. నాగార్జున స్వయంగా అన్నపూర్ణ స్టూడియోస్ డిస్ట్రిబ్యూషన్ వింగ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటినుంచే థియేటర్ల యజమానులతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ బాక్సాఫీస్ స్పేస్‌ను సొంతం చేసుకోవడంలో వేగంగా పావులు కదుపుతున్నారు. థియేటర్ల రేసులో మూడు నెలల ముందే కింగ్ హవా చూపిస్తుండటం ఇప్పుడు ఫిలింనగర్ లో చర్చగా మారింది. కంటెంట్ పరంగా ఎమోషన్- క్లాస్- మాస్ ఎలిమెంట్స్ మేళవింపుగా వస్తున్న -కింగ్ 100- పోటీలో నాగార్జునకు మైలేజ్ ఇచ్చేలా కనిపిస్తోంది.

మరోవైపు నందమూరి బాలకృష్ణ -దాదా- రూపంలో భీకరమైన మాస్ పవర్‌తో థియేటర్లపైకి దండయాత్రకు సిద్ధమయ్యారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 1980ల నాటి ముంబై గ్యాంగ్‌స్టర్ కథాంశంతో చారిత్రాత్మక టైమ్‌లైన్ కలయికతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలయ్య -కింగ్ ఆఫ్ కేయాస్-గా కనిపించనున్నారు. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్... మాస్ డైలాగ్‌లు.. ముంబై పోలీసులను సైతం శాసించే పవర్‌ఫుల్ డాన్ పాత్రలో బాలయ్య విశ్వరూపం తెలుగు రాష్ట్రాల్లో ఓపెనింగ్స్ పరంగా భారీ రికార్డులను తిరగరాయడానికి సిద్ధంగా ఉంది. బి, సి సెంటర్లలో బాలకృష్ణకు ఉన్న తిరుగులేని మాస్ ఫాలోయింగ్ ఈ క్రిస్మస్ రేసులో -దాదా-ను అత్యంత బలీయమైన ప్రత్యర్థిగా నిలబెడుతోంది.

ఈ తెలుగు దిగ్గజాల పోరు మధ్యలోకి బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ -కింగ్- సైలెంట్ గా ఎంట్రీ ఇస్తుండటం వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. సుహాస్ వర్మ, సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్ నుండి వస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో షారూఖ్ సిల్వర్ హెయిర్ లుక్‌తో సరికొత్త అవతారంలో కనిపించనున్నారు. "సౌ దేశోం మే బద్నామ్.. దునియా నే దియా సిర్ఫ్ ఏక్ హి నామ్ - కింగ్" అనే గ్లోబల్ ప్రొఫైల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు హక్కులను దక్కించుకోవడానికి స్థానిక అగ్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు పోటీపడుతున్నారు. నార్త్ బెల్ట్ - గ్లోబల్ మార్కెట్‌లో ఈ చిత్రం భారీ కలెక్షన్లు సాధిస్తుందనే అంచనాలున్నా దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలుగు మార్కెట్‌లో థియేటర్లను దక్కించుకోవడం ఈ బాలీవుడ్ -కింగ్-కి పెద్ద సవాలుగా మారింది.షారూఖ్ ఖాన్‌కు తన పాన్-ఇండియా స్టార్‌డమ్‌ను నిలబెట్టుకోవడానికి - సౌత్ మార్కెట్‌లో తన పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి -కింగ్- విజయం అత్యంత కీలకం. పఠాన్, జవాన్ చిత్రాలతో సౌత్‌లో భారీ వసూళ్లు రాబట్టిన షారూఖ్ ఈసారి నేరుగా నాగార్జున -కింగ్ 100-, బాలకృష్ణ -దాదా- వంటి పక్కా ప్రాంతీయ దిగ్గజాలతో ఒకే రోజు పోటీపడుతుండటంతో బాక్సాఫీస్ యుద్ధం రసవత్తరంగా మారింది. క్రిస్మస్ పండుగ సీజన్ పెద్ద సినిమాలకు అనుకూలమైనదే అయినా థియేటర్ల కేటాయింపులు, స్క్రీన్ల లభ్యత విషయంలో నాగార్జున పక్కా ప్లానింగ్‌తో ఉండటం.. బాలయ్య మాస్ స్టామినా బలంగా నిలవడం వల్ల తెలుగు గడ్డపై ఈ ముగ్గురు -కింగ్-ల మధ్య సమరం సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com